# ఎమ్మెల్సీ కవిత కు ఘన స్వాగతం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 18 ( ప్రజా జ్యోతి )** సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి పెద్దగట్టు జాతరకు వెళుతున్న ఎమ్మెల్సీ కవిత ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ లకు చౌటుప్పల్ బస్టాండ్ వద్ద మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.

ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ లను శాలువాలు కప్పి బిఆర్ఎస్ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం19 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :10




# నల్గొండ జిల్లాలో విద్యుత్ కు
# ఎలాంటి సమస్య లేదు

- సమస్యలు తలెత్తకుండా కార్యాచరణ
- దేవరకొండ ప్రాంతంలో అదనపు ఫీడర్ ఏర్పాటు
- విద్యుత్ సరఫరా ను పర్యవేక్షించేందుకు వాట్సప్ గ్రూపు ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**

వేసవిలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారికి తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ నుండి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యుత్ సరఫరా పై నిర్వహించిన సమీక్ష సందర్భంగా నల్గొండ జిల్లాలో వేసవిలో విద్యుత్తు సమస్యలను అధిగమించి సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ సిఎస్ కు వివరిస్తూ గత సంవత్సరం విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం నాణ్యమైన విద్యుత్ సరఫరాకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. దేవరకొండ ప్రాంతంలో అదనపు ఫీడర్ ఏర్పాటుకు గుర్తించడం జరిగిందని, నల్గొండ జిల్లాలో విద్యుత్ కు ఎలాంటి సమస్య లేదని తెలిపారు. గత రెండు సంవత్సరాల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ఎనిమిది శాతం అదనపు లోడ్ కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు విద్యుత్ సరఫరా ను

# భువనగిరి పట్టణాన్ని
# అభివృద్ధి పథం లో నడిపిస్త

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భువనగిరి,ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణంలోని ప్రధానమైన నల్గొండ చౌరస్తాను సుందరమైన చౌరస్తాగా తీర్చిదిద్దుతానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. నల్లగొండ చౌరస్తా నుండి బ్రహ్మంగారి గుడి ప్రక్కన నుండి తీర్థం కాల్వ వరకు మురికి కాలువను నిర్మాణం చేస్తానని భువనగిరి శాసనసభ్యులు మంగళవారం నల్గొండ చౌరస్తాను. సందర్శించి అక్కడ ఉన్న న్యూరామ్ నగర్ కాలనీ ప్రజలు,మరియు శారద



## పాత కక్షల తో వ్యక్తి ని చంపినా కేసు లో
# 17మంది నిందితులకు జీవితఖైదు శిక్ష


**ఎస్సీ, ఎస్టీల మీద నేరాలకు పాల్పడే వారి మీద కఠిన చర్యలు సీపీ సుధీర్ బాబు ఐపీఎస్**



అడ్డగూడూర్ ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి) అడ్డగూడూరు మండల పరిధిలోని అజీంపేట గ్రామంలో పాత కక్షలతో ఒక వ్యక్తిని చంపిన సంఘటన Cr.NO 76/2017 కేసులో 17 మంది నిందితులకు నల్గొండలోని ఎస్సీ ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టు మంగళవారం నాడు జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది.

# నల్గొండ జిల్లాలో విద్యుత్ కు.. ఎలాంటి సమస్య లేదు

- సమస్యలు తలెత్తకుండా కార్యాచరణ
- దేవరకొండ ప్రాంతంలో అదనపు ఫీడర్ ఏర్పాటు
- విద్యుత్ సరఫరా ను పర్యవేక్షించేందుకు వాట్సప్ గ్రూపు ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** వేసవిలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారికి తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ నుండి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యుత్ సరఫరా పై నిర్వహించిన సమీక్ష సందర్భంగా నల్గొండ జిల్లాలో వేసవిలో విద్యుత్తు సమస్యలను అధిగమించి సరఫరాను సమర్థవంతంగా నిర్వహిం చేందుకు తీసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ సిఎస్ కు వివరిస్తూ గత సంవత్సరం విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం నాణ్యమైన విద్యుత్ సరఫరాకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. దేవరకొండ ప్రాంతంలో అదనపు ఫీడర్ ఏర్పాటుకు గుర్తించడం జరిగిందని, నల్గొండ జిల్లాలో విద్యుత్ కు ఎలాంటి సమస్య లేదని తెలిపారు. గత రెండు సంవత్సరాల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ఎనిమిది శాతం అదనపు లోడ్ కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు విద్యుత్ సరఫరా ను పర్యవేక్షించేందుకుగాను వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేశామని చెప్పారు.

**పత్రిక ల్లో వచ్చే వార్తలపై తక్షణం స్పందించాలి...**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లు ప్రతిరోజు ఫీడర్ వారిగా విద్యుత్తు పై సమీక్షించాలని, ఎక్కడైనా విద్యుత్తు ట్రిప్ అయినప్పుడు తిరిగి పునరుద్ధరించేందుకు ఎంత సమయం పడుతుందో విశ్లేషించాలని, తాగునీరు పథకాలకు ఆస్పత్రులకు విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్తు ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ సమస్యలపై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు తక్షణం స్పందించి ప్రజలకు ఎప్పటికప్పుడు విద్యుత్తు సరఫరా పై వివరించాలని తెలిపారు. రైతు భరోసా సమీక్ష సందర్భంగా వ్యవసాయ యోగ్యం కానీ సబ్ డివిజనల్ సర్వే నంబర్ల డేటాను వారం రోజులలో రైతుభరోసా పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. రాష్ట్రంలో అన్ని రిజర్వాయర్లలో సరిపోయినంతగా తాగునీరు, మిషన్ భగీరథ, బోర్లు, మౌలిక సదుపాయాలకు ఎలాంటి ఇబ్బంది లేదని, అయితే సక్రమ తాగు నీటి సరఫరాకు జిల్లా కలెక్టర్లు ప్రతిరోజు తాగునీటి సరఫరాను సమీక్షించాలని, తాగునీటికి సంబంధించి వ్యతిరేక వార్తలు వస్తే వెంటనే స్పందించాలని, నీటి కొరత ఉన్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల వారిగా సమీక్ష నిర్వహించాలని, ప్రతిరోజు ప్రతి ఒక్కరికి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామానికి సరిపోయినంత మేర తాగునీరు అందేలా చూడాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లేని జిల్లాలలో రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని, గ్రామసభలు, ప్రజాపాలన గ్రామసభల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించాలని, ఎన్నికలు ఉన్న జిల్లాలలో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత పంపిణీకి చర్యలు చేపట్టాలని చెప్పారు. జిల్లా కలెక్టర్లు రెసిడెన్షియల్ విద్యాసంస్థలను తరచూ తనిఖీచేయాలని, ప్రతి బుధవారం రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల భోజనాన్ని తనిఖీ చేసి భోజనం చేయాలని,అలాగే అన్ని రెసిడెన్సియల్ హాస్టల్లలో కిచెన్ గార్డెన్లు పెంచేలా ప్రోత్సహించాలని, రక్షిత మంచి నీటిని సరఫరా చేసేలా చూడాలన్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణఅమిత్, వ్యవసాయ, పౌరసరఫరాలు, విద్యుత్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, దేవరకొండ, నల్గొండ ఆర్డీవోలు రమణారెడ్డి, వై. అశోక్ రెడ్డి, తదితర శాఖల అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



# ఉచిత శిక్షణకు దరఖాస్తులు



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)** మండలంలోని జలాల్ పూర్ స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థలో రాష్ట్రంలోని గ్రామీణ నిరుద్యోగ యువతీయువకులకు హాస్టల్, భోజనంతో కూడిన ఉచిత శిక్షణ.. అనంతరం ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన దిశగా గ్రామీణ సంస్థ చర్యలు చేపడుతోంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని ఈ సంస్థ ద్వారా ఉపాధి ఆధారిత సాంకేతిక శిక్షణా కార్యక్రమాలకు అర్హత, ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఇంటర్మీడియట్ పాసైన వారికి మూడున్నర నెలల బేసిక్ కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపెరటర్, కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్, పదో తరగతి పాసైన వారికి నాలుగు నెలల సెల్ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్, పది పాసైన/ఐటీఐ ఉత్తీర్ణులైనవారికి ప్రాధాన్యత కల్పిస్తూ ఐదునెలల ఎలక్ట్రిషియన్ (డొమెస్టిక్), నాలుగు నెలల సోలార్ సిస్టమ్ ఇన్స్టాలేషన్, సర్వీస్లలో శిక్షణను ఇవ్వనున్నారు. వీరిలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులకు ప్రాధాన్యతనివ్వనున్నారు. సోమవారం (ఫిబ్రవరి 24న) యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని జలాల్పూర్ లోని ఈ సంస్థలో... గ్రామీణ యువతీయువకులు (18–30 ఏళ్ల మధ్యలోని వారు), తమ అర్హతల ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్తో, పాస్పోర్ట్ సైజు ఫొటో, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ తో హాజరుకావాల్సి ఉంటుందని మంగళవారం ఈ మేరకు ఈ సంస్థ డైరెక్టర్ పీఎస్ఎస్ఆర్ లక్ష్మి ఒక ప్రకటనలో 9133908000, 9133908111, 9133908222, 9948466111 నంబర్ల ద్వారా తెలుసుకోవచ్చునని సూచించారు.

# గ్రంథాలయ చైర్మన్కు సన్మానం




**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు కు వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో ఘన సన్మానంమంగళవారం నాడు వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యం లో సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైన వంగవీటి రామారావు కు కొమరబండలోని వారి స్వగృహంలో వాసవి క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపి,శాలువాతో సన్మానించి, బొకే అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, సెక్రటరీ పత్తి నరేందర్,కోశాధికారి వెంపటి ప్రసాద్, ఆర్ సీ బెలిదే భరత్, ఐపీసీ పబ్బా గీతా దేవి, వాసవి క్లబ్ సభ్యులు ఇమ్మడి సతీష్ బాబు,వాసవి క్లబ్ గౌరవ సలహాదారులు గుడుగుంట్ల సాయి,బండారు శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

# చీదేళ్ల శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల హుండీ లెక్కింపు



**పెన్ పహాడ్ ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చిదేళ్ల గ్రామములో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర కార్యక్రమం ముగింపు అనంతరం మంగళవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఉత్సవ విగ్రహాలు చీదెళ్ళ తంగళ్ళగూడెం చెట్ల ముకుందాపురం రామన్నగ గూడెం చిన్న సీతారాం తండా పురవీధులలో ఊరేగింపు నిర్వహించడం ద్వారా, భక్తులు హుండీలలో వేసిన కానుకల ద్వారా 2లక్షల 38వేల 785 రూపాయలు వచ్చినట్లు దేవాలయ కమిటీ వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి,వైస్ చైర్మన్ దేశ గాని రాజీవ్ గాంధీ, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి,మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాం రెడ్డి, మాజీ ఎంపిటిసి జూలకంటి వెంకటరెడ్డి,కీర్తి వెంకట్రావు దొంతగాని రాంబాబు, ఆలయ పూజారి గోపయ్య, సురభి వెంకటేశం, దేవాలయ కమిటీ సభ్యులు, గొట్టిపర్తి గోవిందు,జాల సైదులు కొండమీది పిచ్చయ్య బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, అనంతుల ఆంజనేయులు, షేక్ షాంద్ పాల్గొన్నారు

# భువనగిరి పట్టణాన్ని అభివృద్ధి పథం లో నడిపిస్త

## - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి,ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణంలోని ప్రధానమైన నల్గొండ చౌరస్తాను సుందరమైన చౌరస్తాగా తీర్చిదిద్దుతానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. నల్లగొండ చౌరస్తా నుండి బ్రహ్మంగారి గుడి ప్రక్కన నుండి తీర్థం కాల్వ వరకు మురికి కాలువను నిర్మాణం చేస్తానని భువనగిరి శాసనసభ్యులు మంగళవారం నల్గొండ చౌరస్తాను. సందర్శించి అక్కడ ఉన్న న్యూరామ్ నగర్ కాలనీ ప్రజలు,మరియు శారద అపార్ట్మెంట్స్ మరియు సీతానగర్ పోచమ్మ వాడ పెద్దలను ఉద్దేశించి మాట్లా డుతూ ఈ ప్రాంతంలో ఉన్న ప్రధానమైన, ఈ చౌరస్తాను. అభివృద్ధి చేసి సుందర్ భువనగిరి లోనే నెంబర్ వన్ చౌరస్తాగామారుస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే ఈ మురికి కాలువ డ్రైనేజీ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని మంచిటెక్నికల్ ఆర్కిటెక్చర్,తీసుకుని వచ్చి భువనగిరి పట్టణంలోని చౌరస్తాల సుందరీ కరణ కార్యక్రమాన్ని కూడా త్వరలో ప్రారంభిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ మాజీ కౌన్సిల్ బోర్ర రాకేష్ అలాగే కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి,కొలుపుల రమేష్ సిరిపంగ నాగరాజు ఉడుత రమేష్ తదితరులు ఎమ్మెల్యే తో పాల్గొనడం జరిగింది.



# దామెర బాబురావును ఎమ్మెల్సీగా గెలిపించండి



**భువనగిరి,ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)** నల్గొండ, ఖమ్మం,వరంగల్ నియోజకవర్గ ధర్మ టీచర్స్ యూనిటీ (డిటియు )తరఫున టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తునున దామెర బాబురావును గెలించాలని ఆయన కోరారు. మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామెర బాబురావుమాట్లాడుతూ ఇప్పటివరకు,ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిసారి అగ్రకుల ఆధిపత్య యూనియన్లకు సంబంధించిన పార్టీలకు సంబంధించిన అభ్యర్థులే నిలబడి శాసనమండలికి వెళుతూ ప్రభుత్వ విద్యారంగా వ్యవస్థను గాని, ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికి గాని ఏ మాత్రం పాటు పడకుండా వారివ్యక్తిగత స్వలాభం కోసం,వారి వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించు కోవడానికి మాత్రమే వారు శాసనమండలికి వెళుతు న్నారని తెలిపారు. మొట్ట మొదటిసారిగా ధర్మ టీచర్స్ యూనిటీ,ఒక అణగారిన వర్గాల అభ్యర్థిగా తనను ఎమ్మెల్సీ బరిలో నిలపడం జరిగిందని అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసనమండలికి పంపించా ల్సిందిగా ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యాయ లోకాన్ని అభ్యర్థించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మరియు ప్రభుత్వ విద్యా రంగాన్ని రక్షించడానికి 100 శాతం కృషి చేస్తానని మీ అందరికీ మాటిస్తున్నాను అన్నారు. ఈ మీడియా సమావేశంలో డిటియు సుధాకర్ సార్, రాజు సార్, నాయకులుమురళి కృష్ణ, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కోర్ కమిటిసభ్యులు శ్రీకాంత్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులను బెదిరించడం మానుకోవాలి

**- విలేకరులతో మాట్లాడుతున్న ఎగ్బాల్**

**- కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వీధి వ్యాపారులు**





**ఆలేరు, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న వీధి వ్యాపారులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేరు చెప్పి వారిని బెదిరించడం మానుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ఏ ఎగ్బాల్ అన్నారు. ఆలేరు మార్కెట్ కమిటీ కార్యాలయం ఒకరి గోడ నానుకొని కొన్నేళ్లుగా ఉపాధి పనులు చేసుకుంటున్న చిరు వ్యాపారులను, ఇటీవల మార్కెట్ కమిటీ నిర్మించిన కమర్షియల్ దుకాణాలను నిర్మించింది. తమ వ్యాపారాలకు అడ్డుగా ఉన్న చిరు వ్యాపారుల దుకాణ సముదాయాలను తొలగించేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేరు చెప్పి బెదిరిస్తున్నారని, తమకు ఉపాధి కరువై బ్రతుకు స్పష్టంగా ఉందని చిరు వ్యాపారులు ఎంఏ ఇక్బాల్ కు తమ గోడును వినిపించారు. ఈ సందర్భంగా ఇక్బాల్ మాట్లాడుతూ మార్కెట్ కార్యాలయంలోపల వ్యాపార నిమిత్తం చెట్టలు నిర్మించుకున్న యజమానులు నిబంధనల మేరకు మార్కెట్ కు సంబంధించిన వ్యాపారాలను మాత్రమే నిర్వహించాలని, రైతులకు అవసరమైన వస్తువులను మార్కెట్ లోపల అమ్ముకోవాలని, గన్ని బ్యాగులు, వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ సంబంధిత వ్యాపారాలను మాత్రమే అమ్ముకోవాల్సింది పోయి మార్కెట్ ప్రహరీ గోడను తొలగించి కమర్షియల్ వ్యాపారం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని వారికి అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై మార్కెట్ కమిటీ కార్యదర్శిని విచారించగా మార్కెట్ గోడను తొలగించడం కోసం వారికి ఎటువంటి అనుమతులు లేవని, ఈ విషయమై ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలియజేయడంతో, కమర్షియల్ యాజమాన్యాల తీరును నిరసిస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చిరు వ్యాపారస్తులు మార్కెట్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కొంతమంది వ్యక్తుల కోసం 40 కుటుంబాలను రోడ్డున పడకుండా చేయాలని ఈ విషయమై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం చేస్తామని, నేను ఎడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఘనగాని మల్లేశం, ఎండి మతిన్, మాదాని నవీన్, బర్ల సిద్దులు, ఎండి అఖిల్, ఖలీల్, ఆలకుంట యాదగిరి, కొత్తోజు భీష్మాచారి, కొత్తోజు లవ కుమార్, ఆలేటి నరసింహ చారి, ఎండి అఫ్జల్,పబ్బోజు నాగయ్య తదితరులు ఉన్నారు.

# చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు గద్దెను నిర్మించాలి



**తూర్కపల్లి మండలం, ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి )** శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం నిర్మించిన గద్దెను అధికారులు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో బిజెపి, విహెచ్పి, కొండాపూర్ గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. వెంటనే అక్కడికి యాదగిరిగుట్ట ఏసిపి రమేష్ కుమార్, యాదగిరిగుట్ట సీఐ కొండలరావు, తుర్కపల్లి ఎస్సై తక్కుద్దీన్, బొమ్మలరామారం ఎస్సై శ్రీశైలం యాదవ్, రాజపేట ఎస్సై అనిల్ కుమార్ తో సహా 50 మంది పోలీసులు రంగ ప్రవేశం చేసి ధర్నా నివారింపజేశారు. అనంతరం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా లో బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 రోజుల నుండి కొండాపూర్ గ్రామంలో గ్రామస్తులు చందాలు వేసుకొని శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం గద్దెను నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. అట్టి గద్దెను సోమవారం రాత్రి రెవెన్యూ, పోలీసు అధికారులు తొలగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అట్టి గద్దెను మరల అధికారులు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నట్లు అన్నారు. లేని పక్షంలో తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి, నాయకులు మేకల శ్రీనివాస్, కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, డొంకన రాజు గౌడ్, విహెచ్పి మండల అధ్యక్షుడు ఇమ్మడి సంతోష్ కుమార్ ,ఆకుల సైదులు, కందుకూరి చిన్న చలమయ్య, సందీప్ చారి ,బానోతు నరేందర్ నాయక్, ఆకుల శ్రీనివాస్, ఆకుల రమేష్, డొంకెన్ వంశీ, ఎలగల భాను, భానోతు రమేష్, కొండాపురం గోనె కృష్ణమూర్తి, సింగం వెంకటేశం, ధర్మారం యాదయ్య, మర్కుక్ మండల్ బిజెపి ఉపాధ్యక్షుడు అప్పల మల్లేష్, కాసిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ బట్టు శ్రీనివాస్, గోనె విజయ్, కొన్నె కరుణాకర్, లింగాల సత్యం, డొంకెని ప్రభాకర్ ,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వరిలో ఏడబ్ల్యుడి సెన్సార్ ద్వారా నీరు అవుతుంది.

## డాక్టర్ మహేంద్ర కుమార్ ప్రిన్సిపల్ సైంటిస్ట్



**పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని దూపహడ్, లింగాల గ్రామాలలో ఐ. సి. ఎ. ఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ, రాజేంద్ర నగర్ ఆధ్వర్యం లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీ. ఎస్. ఆర్ ఫండ్ సహకారంతో కే . వి. కే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు వరి లో డ్రం సీడర్, వెదజల్లే పద్ధతులు మరియు వరి నాట్లు వేసే పొలంలో ఏ డబ్ల్యు డి సెన్సార్ అమర్చినట్లు కే. వి. కే గడ్డపల్లి శాస్త్రవేత్త డి. నరేష్, ఎ. కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు నేటి ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో ఖర్చును తగ్గించుకుంటూ అధిక దిగుబడి పొందే విధానాలపై రైతుల దృష్టి సాధించాలని తెలిపారు. ఏ డబ్ల్యు డి సెన్సార్ పరికరం ద్వారా వరి చేనులో నీళ్లు తక్కువగా ఉన్నప్పుడు మరియు ఎక్కువగా ఉన్నప్పుడు రైతు మొబైల్ కి మెసేజ్ ద్వారా సమాచారం అందుతుంది. దీని ద్వారా రైతులు ఎప్పటికప్పుడు నీటి యజమాన్య పద్ధతులు పాటించి నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చును. ఈ కార్యక్రమంలో భారతీయ వరి పరిశోధన కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ మహేంద్ర కుమార్ కే . వి. కే– శాస్త్రవేత్తలు డి. నరేష్, ఎ. కిరణ్, డి. ఆదర్శ్, కల్టివేట్ సంస్థ సీఈవో టి. మహేష్, ప్రాజెక్టు యంగ్ ప్రొఫెషనల్ శ్రీకాంత్ సాయికిరణ్, సంతోష్ రైతులు రాజు, లాలు, అరవింద్, అశోక్ తదిరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేరమా యాడి పూజా కార్యక్రమం



**మల్లేపల్లి,ఫిబ్రవరి 18, (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని మల్లెల గట్టుపై ఉన్న బంజారా భవన్ దగ్గర ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు లాలూ నాయక్ మండల ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్ ఆధ్వర్యంలో దండి మేరమ్మ యాడి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు, 26 గ్రామపంచాయతీల బంజారా పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొని ఈ పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వీరారెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా గుర్రాల కనకరాజు నియామకం



**తుర్కపల్లి మండలం, ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి)** తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా గుర్రాల కనకరాజును నియమించారు. ఈ ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు,మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ఓ బి సి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య ,బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్, మండల యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, మాజీ సర్పంచ్ ఏలగల వెంకటేశ్వర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## భూమి కేటాయించాలని ఎమ్మెల్యేకు యువజన సంఘం వినతి

**ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న భగత్ యువజన సంఘం సభ్యులు**



**ఆలేరు ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** శ్రీ భగత్ యువజన సంఘం భవన నిర్మాణం కోసం గతంలో కేటాయించిన భూమి తమకు అందజేయాలని విజ్ఞప్తి చేస్తూ ఆ సంఘం సభ్యులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు. మంగళవారం ఆలేరు పట్టణానికి విచ్చేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేస్తూ ఆలేరు పట్టణంలోని సర్వేనెంబర్ 1026 లో కేటాయించిన 0. 02 గుంటల భూమిని శ్రీ భగత్ యువజన సంఘం భవన నిర్మాణం కోసం కేటాయించి నిర్మాణం కోసం సహకరించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు సబ్బన్ సుభాష్, బండ శ్రీనివాస్, పాశికంటి శ్రీనివాస్, నీలం వెంకటస్వామి, ఆడెపు రాములు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**కావ్య కుటుంబ సభ్యులకు బియ్యం అందజేస్తున్న భాస్కర్**




**ఆలేరు ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆలేరు పట్టణం ఏడవ వార్డుకు చెందిన మోతే కావ్య కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కాసుల భాస్కర్ బియ్యం అందజేశారు. మంగళవారం కావ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేపట్టిన సేవ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ తాను పేదలకు తనకు తోచినంతగా సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు దూడల రాజశేఖర్, చింతకింది రేణుక, వేణుగోపాల్, మెరుగు శ్రీధర్, ఆలేటి పాండు తదితరులున్నారు.

## జీనియస్ విద్యార్థుల క్షేత్ర పర్యటన



**భువనగిరి,ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)** జీనియస్ పాఠశాలకు చెందిన ఎల్కేజీ యూకేజీ విద్యార్థులు మంగళవారం క్షేత్రస్థాయి పర్యటన లో భాగంగా హెడ్ పోస్ట్ ఆఫీస్ భువనగిరి, మరియు రైతు బజార్లో సందర్శించారు ఈసందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు పోస్ట్ ఆఫీస్ యొక్క ప్రాముఖ్య తను రైతు బజార్ లో జరిగే క్రయ విక్రయాలను గురించి విద్యా ర్థులకు వివరించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణలత మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి క్షేత్రస్థాయి పర్య టనలు వారికి ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు ఇట్టి పరిరక్షణలో క్లాస్ టీచర్స్ తులసి,రాణి మంగ,స్వాతి రిజ్వాన,సౌజన్య వీటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన కలెక్టర్**





**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** మహాశివరాత్రి సందర్భంగా నల్గొండ జిల్లా, పానగల్ సమీపంలో ఉన్న ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 25 నుండి 27 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై మంగళవారం ఆమె ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఈ నెల 26 న శివరాత్రి సందర్భంగా భక్తులకు ఇబ్బంది కలగకుండా తాగునీరు, అంబులెన్స్, భారికేడింగ్, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, నలుగురు డాక్టర్లను అంబులెన్స్ తో సహా సిద్ధంగా ఉంచాలని, తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా మహిళ కానిస్టేబుళ్లను ఎక్కువగా నియమించాలని, ప్రధాన రహదారి నుండి దేవాలయం వరకు పూర్తిస్థాయిలో లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. విద్యుత్ అధికారులు విరిగిపోయిన, వంగిపోయిన విద్యుత్ స్తంభాలను సరిచేసి విద్యుత్తు వల్ల ప్రమాదం జరగకుండా ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. కోనేటితోపాటు, దేవాలయానికి వచ్చే రహదారికి ఇరువైపులా భారీ కేడింగ్ చేయించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న తాగునీటి శుద్ధి కేంద్రాన్ని తనిఖీ చేసి నల్గొండ పట్టణానికి సరఫరా చేస్తున్న తాగునీటి వివరాలు, నీటి శుద్ధి వివరాలను మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వంశీకృష్ణ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత డంపింగ్ యార్డ్ పక్కన ఉన్న జంతు జనన కేంద్రాన్ని సందర్శించి స్టీరిలైజేషన్ తదితర వివరాలను కనుక్కున్నారు. నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరామిరెడ్డి, సీఐ రాఘవేంద్రరావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఆహార భద్రత అధికారి స్వాతి, తహసిల్దార్ శ్రీనివాస్, ఛాయా సోమేశ్వర దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

# ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- ఆలేరు పెద్ద వాగును పరిశీలిస్తున్న సిపి సుధీర్ బాబు**



**ఆలేరు, ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని రాచకొండ సి పి సుధీర్ బాబు హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆలేరు పట్టణంలోని పెద్ద వాగు నుండి ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై నిఘా పెట్టాలని, అక్రమ రవాణాకు ఉపయోగిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని, కేసులు నమోదు చేయాలని ఆలేరు పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. పెద్ద వాగు నుండి పెద్ద ఎత్తున ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో పోలీస్ ఉన్నతాధికారులు మంగళవారం ఆలేరు పట్టణంలోని దుర్గమ్మ దేవాలయం సమీపంలోని పెద్ద వాగును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర, టాస్క్ ఫోర్స్ డీసీపీ రమణారెడ్డి, ఆలేరు ఎస్సై రజనీకర్ తదితరులున్నారు.



# వెంచర్ లో సేకరించిన భూమికి పక్కాగా పెన్సింగ్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 18, ( ప్రజాజ్యోతి ):** – మిర్యాలగూడ పట్టణంలో లే ఔట్ల నిబంధన మేరకు వచ్చిన 10 శాతం స్థలాలు ఆక్రమణకు గురికాకుండా ఫెన్సింగ్ చేస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ తెలిపారు. మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ పట్టణంలోని వివిధ వార్డుల్లో ఇప్పటివరకు ఏర్పాటు చేసిన వెంచర్ల నుండి వచ్చిన 10 శాతం భూములను గుర్తించి ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. పట్టణంలో 30 స్థలాలను పార్కుల కోసం నిర్ణయించినట్టు ఆయన తెలిపారు. పట్టణంలో ప్రస్తుతం ఉన్న 13 ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల నీటి సరఫరా జరుగుతున్నదని, ఎక్కడైనా పైపులు దెబ్బ తిని ఉంటే మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని వాటర్ సప్లై అధికారులను ఆదేశించామని తెలిపారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ ఉన్నారు.



# హత్య కేసులో జీవిత ఖైదీ మరియు జరిమానా

### ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన కేసులో ఐదుగురికి జీవితకైది
### మొత్తం 75000 జరిమానా చెల్లించడంలో విఫలమైతే

**నల్గొండ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** నల్లగొండ జిల్లా కోర్టు సంచలన తీర్పు అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య,ప్రియుడు మరియు సహకరించిన ప్రియుడి స్నేహితులకు జీవిత ఖైదు.. తేదీ 01.07.2019 రోజున అర్ధరాత్రి పథకం ప్రకారం,అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని భర్తను ప్రియుడితో కలిసి హత్య చేసిన కేసులో నిందితులకు అడిషనల్ డిస్టిక్ జడ్జ్ ఫ్యామిలీ కోర్టు జడ్జి దుర్గాప్రసాద్ పలు సెక్షన్ల కింద జీవిత ఖైదు మరియు రూ. 5000.ప్రతి సెక్షన్ కి మొత్తం 75000. జరిమానా చెల్లించడంలో విఫలమైతే 6 నెలల పాటు కఠిన జైలు శిక్ష విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలలోకి వెళితే, నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంధ వారిగూడెం రోడ్డు సమీపం లో సోమ కేశవులు భార్య స్వాతితో కలిసి జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో స్వాతి, దుబ్బ ప్రదీప్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకొని, అక్రమ సంబంధానికి భర్త కేశవులు అడ్డు వస్తున్నాడని ప్రియుడు దుబ్బ ప్రదీప్ మరియు అతని స్నేహితులైన కొడిదేటి శివకుమార్, కుంభం ప్రసాద్, చింతపల్లి నగేష్ లతో కలిసి ఎలాగైనా భర్తను హతమార్చాలని పథకం ప్రకారం భర్త సోమ కేశవులను సుత్తితో చాతి పైన కొట్టి, ఆధారాలు రూపుమాపాలని ఉద్దేశంతో మరియు నేరపూరితంగా అంతమొందించారు. మృతుని తండ్రి సోమ నాగులు ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితులపై నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం సరి అయిన ఆధారాలు కోర్టుకి సమర్పించగా, నేడు విచారణ అనంతరం నిందితులకు జీవిత ఖైదు మరియు జరిమానా విధించి మహిళను మరియు నిందితులను జిల్లా జైల్ నల్గొండకు తరలించనైనది. ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి కోర్టుకి అందజేసి నిందితుని శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ నిగిడాల సురేష్, నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్, ప్రస్తుత నల్గొండ డీఎస్పీ కె శివరాం రెడ్డి, ప్రస్తుత నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మరియు ప్రాస్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి జవహర్ లాల్, సీడీఓ ఎస్ వి శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్, బి వెంకటేశ్వర్లు పోలీస్ కానిస్టేబుల్ మరియు లైసెనింగ్ ఆఫీసర్స్ హెడ్ కానిస్టేబుల్ పి. నరేందర్, పిసి ఎన్. మల్లికార్జున్ గార్లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అబినందించి రివార్డ్ అందచేస్తామన్నారు.

# శ్రీశ్రీశ్రీ త్రికుటేశ్వర ఆలయ ఉత్సవ కమిటీ ఎన్నిక



**పెన్ పహాడ్ ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో శ్రీ త్రికుంటేశ్వర ఆలయ మహాశివరాత్రి ఉత్సవ కమిటీ మంగళవారం ఎంపిక నిర్వహించారు. నూతన ఉత్సవ కమిటీ చైర్మన్ గా పోగుల జానయ్య గౌడ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగులపహాడ్ గ్రామంలో కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన శ్రీ త్రికుంటేశ్వరాలయ మహాశివరాత్రి ఉత్సవాలను గ్రామ ప్రజల, పెద్దల సహకారంతో విజయవంతం చేయాలని ఆయన కోరారు. నా ఎన్నికకు సహకరించిన గ్రామ ప్రజలకు పెద్దలకు అభినందనలు తెలిపారు. గౌరవ అధ్యక్షులు గా కొండ జానకిరాములు గౌడ్ ,సంకరమద్ది శ్రవణ్ కుమార్ రెడ్డి ,సంకరమద్ది నిరంజన్ రెడ్డి ,సంకరమద్ది సుదీర్ రెడ్డి ,ఏపూరి నగేష్ (సి ఆర్ పి ఎఫ్ రిటైర్డ్ ),ఉపాధ్యక్షులు ఒగ్గు దేవయ్య ,మచ్చ బక్కయ్య,సంకరమద్ది జగ్గారెడ్డి ,ప్రధాన కార్యదర్శి మీసాల సోమయ్య ,కార్యదర్శి ఎదుళ్ల రాంరెడ్డి ,రాయి రమేష్(రిటైర్డ్ ఆర్మీ),కందుకూరి నరేష్ ,కోశాధికారి సంకరమద్ది దామోదర్ రెడ్డి ,సహాయ కార్యదర్శులు ,నారాయణ వెంకట్రెడ్డి ,మీసాలఇంద్రయ్య ,అనంతుల శ్రవణ్ గౌడ్, ఉత్సవ కమిటీ లో ఎంపికైనారు.

# పాత కక్షల తో వ్యక్తి ని చంపినా కేసు లో 17మంది నిందితులకు జీవితఖైదు శిక్ష

### – ఎస్సీ, ఎస్టీల మీద నేరాలకు పాల్పడే వారి మీద కఠిన చర్యలు సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

**అడ్డగూడూర్ ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి)** అడ్డగూడూరు మండల పరిధిలోని అజీంపేట గ్రామంలో పాత కక్షలతో ఒక వ్యక్తిని చంపిన సంఘటన Cr.NO 76/2017 కేసులో 17 మంది నిందితులకు నల్గొండలోని ఎస్సీ ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టు మంగళవారం నాడు జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది. కొందరు ఆవేశపరుల కుల అహంకారం, పాత కక్షలు, తాత్కాలిక ఉద్రేకం అన్నీ కలిసి ఒక వ్యక్తి మరణానికి కారణమైన సంఘటన అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అజీంపేట గ్రామంలో 2017 సంవత్సరంలో జరిగింది. ఈ కేసులో వివరాలను పరిశీలిస్తే ఈ సంఘటనలో మృతుడు బట్ట లింగయ్య గతంలో అదే గ్రామానికి చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తి మరణానికి కారణమయ్యి బెయిలు మీద బయటకు రావడం జరిగింది. ఆ పగను మనసులో ఉంచుకున్న అతని కుటుంబ సభ్యులు మరియు తోటి కులస్తులు దసరా పండుగ సందర్భంగా జరిగే ఉత్సవాల్లో మృతుడు బట్ట లింగయ్య కుటుంబంతో సహా పాల్గొనడానికి వెళ్తున్న క్రమంలో గతంలో తన వల్ల చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులకు ఎదురుకాగా వారు క్షణికావేశంతో ఉద్రేకానికి లోనై, దుర్భాషలాడుతూ విచక్షణ రహితంగా, సామూహికంగా భౌతిక దాడికి పాల్పడడం మూలంగా తీవ్ర గాయాల పాలై మృతి చెందడం జరిగింది. ఈ ఉద్రిక్త ఘటన గురించిన సమాచారం అందిన తక్షణమే రంగంలోకి దిగిన అడ్డగూడూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు U/S,147, 302, 323 504 R/W 149 ట 109 IPC సెక్షన్ 3(1)(r)(౦),3(2)(va) ఎస్సీ ఎస్టీ చట్టం, మరియు అడ్డగూడూరు స్టేషన్ SC No 45/2018 ప్రకారం కేసు నమోదు చేసిన అనంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కేసు విచారణ ప్రారంభం అయింది. ప్రస్తుతం ఖమ్మం జిల్లా ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శ్రీ ఎస్. రమేష్ గారు అప్పుడు ఎసిపి హోదాలో ఈ కేసు విచారణను నిష్పక్షపాతంగా వేగవంతంగా నిర్వర్తించి, పక్కా సాక్ష్యాధారాలను సేకరించి కోర్టు ముందు ఉంచడం జరిగింది. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి అఖిల గారు వాదనలు వినిపించారు. సాక్ష్యాదారాల పరిశీలన అనంతరం నల్గొండలోని ఎస్సీ ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టు ఈ కేసులో 17 మంది నిందితులు ఒక్కొక్కరికి జీవిత ఖైదు శిక్ష మరియు రూ. 6000/- జరిమానా విధించింది. ఈ కేసులో శిక్ష విధించబడ్డ నిందితులు: 1)పండుగ రామస్వామి , రాజముల్లు వయస్సు: 21, వృత్తి: విద్యార్థి, కులం: యాదవ్, 2)పండుగ సాయిలు రామస్వామి, వయస్సు: 40 సం,, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం 3) పాండుగ రాములు, 53 సం, కులం: యాదవ్ 4)పండుగ మల్లేష్ చిన్న రాములు వయస్సు: 25 సం, కులం: యాదవ్ వృత్తి: విద్యార్థి, 5)బండగొర్ల వలరాజు రామచంద్ర, వయస్సు: 35 సం,, కులం:యాదవ్, వృత్తి: వ్యవసాయం, 6) పండుగ యాదయ్య వీరమల్లు, వయస్సు: 42 సం, వృత్తి: వ్యవసాయం, కులం: యాదవ్, 7)జక్కుల రమేష్/ఓ బిక్షం, వయస్సు: 25 సం,, కులం:యాదవ్, వృత్తి:విద్యార్థి 9) 0 విద్యార్థి, 11) పండుగ నర్సాయిష్ రామస్వామి, వయస్సు: 50 సం, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం, 12) పండుగ సత్యనారాయణ పిత్చియా, వయస్సు: 30 సం, కులం: యాదవ్ వృత్తి: వ్యవసాయం, 13) బండగొర్ల నాగమ్మ వల్రాజు, వయస్సు: 30 ఏళ్ల కులం : యాదవ్ వృత్తి: వ్యవసాయం, 14) పండుగ శ్రీను /ఓ పెద్ద పిచ్చయ్య, వయస్సు: 30 సం, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం, 15) పనగ మల్లయ్య పెద్ద పిచ్చయ్య వయస్సు: 40 సం,, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం, 16) పండుగ లింగయ్య పెద్ద పిచ్చయ్య, వయస్సు: 35 సం,, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం, 17) జక్కుల లచ్చయ్య, బక్కయ్య, వయస్సు: 38 సం,, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం 18) పోలబోయిన లింగయ్య ఐలయ్య, వయస్సు: 40 సం,, కులం:యాదవ్, వృత్తి:సర్పంచ్ : అజీంపేట గ్రామం, అడ్డగూడూం 8) జక్కుల. బిక్షమయ్య బక్కయ్య, వయస్సు: 45 సం, ఈ కేసు విచారణలో ఉండగా మరణించడం జరిగింది. తాత్కాలిక ఆవేశంలో విచక్షణను మరిచి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడేవారు తగిన శిక్షను అనుభవించాల్సి వస్తుందని, తమ చక్కటి భవిష్యత్తును కోల్పోయి జైలు జీవితం గడపాల్సి వస్తుందని కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ పేర్కొన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ వ్యక్తులు తాత్కాలిక ఆవేశాలకు లోనుకాకూడదని, కులతత్వాన్ని విడనాడాలని, చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని సూచించారు. ఎస్సీ ఎస్టీ చట్టాన్ని పూర్తిస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి రాచకొండ పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, నేరస్తులకు చట్ట ప్రకారం శిక్షలు విధించేలా చేస్తున్నామని, బాధితులకు తగిన న్యాయం అందించడానికి నిష్పాక్షిక మరియు వేగవంత విచారణ విధానాలను అనుసరిస్తున్నామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ చట్టం అమలుకు మరియు మహిళల పట్ల జరిగే నేరాల అదుపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# ఆలేరు మున్సిపల్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలుగా పాము అనిత

### - నియామక పత్రం అందుకుంటున్న పాము అనిత




**ఆలేరు, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** ఆలేరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా ఆలేరు పట్టణానికి చెందిన పాము అనిత ను నియమిస్తూ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం హైదరాబాదులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న అనిత మాట్లాడుతూ ప్రానంద మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేసి, మున్సిపల్ చైర్మన్ పదవి కాంగ్రెస్ హస్తగతం చేసుకుంటామని అన్నారు. తనకు మున్సిపల్ అధ్యక్షురాలుగా నియమించినందుకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పూల రవీందర్ గెలుపునకు కృషి చేయాలి



**హాలియా,ఫిబ్రవరి18(ప్రజా జ్యోతి)** రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ గెలుపునకు మున్నూరు కాపు సోదరులు కృషి చేయాలని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ చైర్మవ్ పుట్టా పురుషోత్తమరావు పటేల్ అన్నారు. మంగళవారం స్థానిక విశ్రాంతి ఉద్యోగుల భవనంలో మున్నూరు కాపు సంఘం సభ్యులచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ గెలుపు ఖాయమని అన్నారు. ప్రతి మున్నూరు కాపు బిడ్డ కృషి చేయాలని కోరారు. సమావేశంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు వాసుదేవుల వెంకట నరసయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్,పట్టణ శాఖ అధ్యక్షుడు గోపిశెట్టి నరసింహ,నల్లగొండ సుధాకర్ లోకసాని,లోకసాని శ్రీనివాస్,నల్లగొండ శ్రీనివాస్, వనమాల కోటి,వెంకటయ్య పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మళ్లీ సీఎం కేసీఆర్ కావాలి

### ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో కెసిఆర్ కు శుభాకాంక్షలు
### సర్పంచుల సంఘం జాక్ అధ్యక్షుడు సుర్విి యాదయ్య గౌడ్



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి) :** టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు సర్పంచ్ల సంఘం జాక్ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ అన్నారు. ఎర్రబెల్లి లోని ఫామ్ హౌస్ లో మంగళవారం కేసీఆర్ ను కలిసి సుర్వి యాదయ్య గౌడ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు అప్పుడే విసుగెత్తిపోయారని కెసిఆర్ కు వివరించారు. మళ్లీ కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుతున్నట్లుగా ఆయనకు తెలిపారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలంటే బిఆర్ఎస్ పాలనే రాష్ట్రానికి శరణ్యం అని యాదవ్ గౌడ్ తెలిపారు.

## తన మంచి మనసుతో లాప్టాప్ ను పోలీస్ష్టేషన్లో అందజేస్తున్న యువకుడు




**నార్కట్ పల్లి ఫిబ్రవరి 18 ( ప్రజా జ్యోతి ):** హైదరాబాద్ కు చెందిన ఆడాలి ఆనంద్ అనే యువకుడు మంగళవారం ఉదయం4: 30 నిమిషాలకు హైదరాబాద్ నుండి బయలుదేరి విజయవాడ వెళ్తుండగా నార్కట్పల్లి సమీపంలో ఒక అతను తన బ్యాగు అనుకొని పొరపాటుగా తన బ్యాగును తీసుకొని వెళ్ళిపోగా ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై క్రాంతి కుమార్ ను కలిసి సీసీ ఫుటేజ్ ని చెక్ చేయించి అతని యొక్క బ్యాగు లాప్టాప్ పోయిన వస్తువులు ఇప్పించారు. ఈ సందర్భంగా ఆయనను పోలీసులు అభినందించారు.

## దేవాలయ ప్రతిష్ట మహోత్సవానికి ఎమ్మెల్సీకి ఆహ్వానం



**హాలియా,ఫిబ్రవరి18(ప్రజా జ్యోతి) :** ఫిబ్రవరి 23న హాలియా పట్టణంలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి సహిత శ్రీ స్వయంభు భక్తాంజనేయ స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరుకావాలని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డికి మిర్యాలగూడ పట్టణములోని ఆయన నివాసంలో దేవాలయ కమిటీ నిర్వాహకులు మంగళవారం ఆహ్వాన పత్రికలు అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు మేడేపల్లి మోహన్ రావు,కమిటీ సభ్యులు కొమ్మనబోయిన చంద్రశేఖర్ గౌడ్,వడ్డే సతీష్ రెడ్డి, గౌని రాజా రమేష్ యాదవ్, చేరుపల్లి ముత్యాలు,పాండు నాయక్ లు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ లింగమంతుల స్వామికళ్యాణమహోత్సవంగొల్లగట్టు



**నల్గొండ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** జిల్లా కేంద్రంలోని మర్రి గూడ బైపాస్ రోడ్ లో గొల్లగట్టు శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి జాతర ప్రారంభమైంది . ఈ సందర్భంగా లింగమంతుల స్వామి కళ్యాణ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి వేదమంత్రాలతో, డప్పు చప్పుళ్లు ,కత్తులతో ప్రదర్శన నిర్వహించారు. జాతరలో పొడుల గొర్రె ఎంతో సందడి చేసింది. భక్తులు అది చూస్తూ సంతోషం వ్యక్తం చేశారు. యాదవులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీసుకున్నారు. గొల్ల గట్టు ఆలయ అధ్యక్షుడు మర్రి సత్తయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి లింగస్వామి ,మచ్చ శంకర్, శ్రీను, రాజు ,భాను, మల్లేష్ ,పవన్ ,అనిల్, యాదగిరి ,వెంకన్న ,మహేందర్ ,రుద్రన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా చంద్రపట్నం

### - కోరిన కోరికలు తీర్చే శ్రీ లింగమంతుల స్వామి జాతరకి పోటెత్తిన భక్తులు









**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):** శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరలో భాగంగా మూడవరోజైన మంగళవారం చంద్రపట్నం కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగింది. పసుపు కుంకుమ లతో అలంకరించి పంచవర్ణములతో వేసిన చంద్రపట్నం పై దక్షిణం దిక్కున లింగమంతుల స్వామి వారిని, ఉత్తరం దిక్కున మాణిక్యమ్మ దేవి ని కూర్చోబెట్టి కళ్యాణం జరిగే కార్యక్రమంలో భాగంగా యాదవ పూజర్లు శ్రీ లింగమంతుల స్వామి కళ్యాణం కథ ను, శ్రీ కృష్ణుడి చరిత్ర పై పాటలు పాడుకుంటూ ఎంతో వైభవంగా జరిగిన కార్యక్రమాన్ని భక్తులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్బంగా యాదవ పూజార్లతో కలిసి దేవాలయ కమిటీ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్ మాట్లాడుతూ చంద్రుడు ఆకాశం లో నిండుగా ప్రకాశించే పౌర్ణమి రోజు అంటే శ్రీ లింగమంతుల స్వామి వారికి ఇష్టమైన రోజు కాబట్టి ప్రతి పౌర్ణమి కి భక్తులు ఇక్కడికి వచ్చి స్నానం చేసి తడిబట్టలతో దర్శనం చేసుకొని నిద్రిస్తే కోరిన కోరికలు తీరుస్తాడని భక్తుల నమ్మకం. చాలా సంవత్సరాలనుండి ప్రతి రెండేళ్లకి ఒక్కసారి మాఘశుద్ధ పౌర్ణమి రోజు నుండి ఐదు రోజులు జరిగే జాతరకు తెలుగు రాష్ట్రాలే కాకుండా చుట్టుపక్కల ఐదారు రాష్ట్రాల నుండి కుల మతాలకి అతీతంగా వచ్చి స్వామి వారి దర్శించుకొంటారని అదే ఆనవాయితీ ప్రకారం కోరిన కోరికలు తీర్చే శ్రీ లింగమంతుల స్వామి వారి జాతర పిబ్రవరి 16 నుండి 20 వరకు ఐదు రోజులు పాటు అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే స్వామి వారిని దాదాపు లక్షలాది మంది దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం గుట్ట చుట్టూ పరిసర ప్రాంతాలలో నిరంతరం పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేస్తున్నారని, త్రాగు నీటి వసతి, భక్తుల కొరకు చలవ పందిర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలీస్ శాఖ వారు వాహనాలను దారి మళ్ళించి ట్రాఫిక్ ని నియంత్రిస్తున్నారని, లక్షలాది మంది భక్తులు వచ్చిన అందరికి స్వామి వారి దర్శనం జరిగేలా క్యూ లైన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఆర్ టి సి జాతర కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను భక్తులు అధికంగా వినియోగించుకొంటున్నారని, భక్తులకి ఎలాంటి అసౌకర్యం కల్గించకుండా జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మెంతేబోయిన, తండు వంశీయులు, భైరాని తేరాచీరల యాదవ పూజార్లు, దేవాలయ పాలకవర్గం, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

### చౌడమ్మ తల్లికి బోనం సమర్పించిన ఎమ్మెల్సీ కవిత





**చివ్వెంల ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి):** పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా చౌడమ్మ తల్లికి కవిత బోనం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. బోనం ఎత్తుకుని ఆలయం వద్దకు చేరుకున్న కవితకు పూజారులు ఘనస్వాగతం పలికారు. పూజల అనంతరం ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు లింగమంతుల జాతర శుభాకాంక్షలు తెలిపారు. చౌడమ్మ తల్లికి బోనం చెల్లిండం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. సమ్మక్క సారక్క జాతర తరువాత రెండో అతి పెద్దదైన లింగమంతుల జాతర తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనంగా నిలుస్తుంది అని తెలిపారు. కేసీఆర్ హయాంలో జాతరకు రూ. 14 కోట్ల నిధులు కేటాయించి ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. ఈ ప్రభుత్వం కూడా సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాం అని కవిత పేర్కొన్నారు.

## కుంభమేళా మహాద్భుతమైన ధర్మహేళ

-డా.పాండాల

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)

కుంభమేళా మహాద్భుతమైన ధర్మహేళ
సీస మాళిక!
కుంభమేళననేమి కుమతులకేమెర్క?
ఆశయం లోచనం యాత్మ శుద్ధి!
ఏ దారి నడిచినా యెవరినోటిన్నను
శివశంకరుని జపం స్థిరముపంచె!
అద్భుతా యాత్రగా యవనికే చందనం
పూతపూసిన తీరు పులకరించె!
మనసులో ఉదయించె మాయలా ఉద్వేగ
సౌరభం విరులల్లె గౌరవముగ!
గుండెలో గుసగుసా గుణయశో నర్తనం
మలినాల మనసుకు మమతనద్దె!
గంగలో మునకేసి కాషాయ రంగులో
కల్మషాలెన్నున్న కరుగుననుచు!
సాధు జంగమశక్తి సత్వయుక్తులభక్తి
సత్యశోధక రక్తి సంఘ హితము!
పులకించె మనధాత్రి గలగలమని పారె
పుణ్యకృతములదీప్తి ధన్యమవగ!
త్రివేణిసంగమం తిన్నెవన్నెలు జూడు
సిద్ధయోగులశుద్ధి సృష్టిస్థితులు!
అలలతాకిళ్ళన్ని ఆహ్లాదలయలుగా
అనురాగ తుళ్ళింతలలుముకొనగ!
అత్యంత వైభవం ఆ గంగనది తీరు
జనసంద్ర పరవళ్ళు జయముశుభము!
కనులసంబరమెచ్చె కాంతిగా నీళ్ళోచ్చె
కర్మయోగులలీల ధర్మమవగ!
ఆనంద తాండవం ఆత్మగౌరవకీర్తి
అగ్నిలీలలు జూపె యనఘులంత!
కఠినమౌ సాధనం కర్తవ్యమౌ దీక్ష
తాదాత్మ్య చింతనం తపఫలంబు!
మాన్యమౌ తీరాలు స్వప్న సాకారాలు
హరహరమహదేవు స్మరణఘోశ!
రాగరంజితముగ రమణీయ సెలయేళ్ళు
తరగల్లు నురగల్లు తన్మయంబు!
చెరగనీ తరగనీ కరగనీ యా తోవ
చైతన్య ధారలై ఊతమిచ్చె!
గాలివేగపులీల అలల పరవళ్ళాగ
ఉరుకులు పరుగులు ఉత్సవాలు!
అలసటే లేనట్టి అనుభూతి పయనము
సాధు సంతుల వెంట సాగెతోవ!
ఎల్లలెర్గని భక్తి ఉల్లమందునురక్తి
మహా కుంభమేళమై మహిమ చాటె!
కనుచూపు మేరలో జన వృష్టి సంతుష్టి
ఆనంద సంద్రమై యవని మురిసె !
గ్లోబలైజేషనై గొప్పగా లోకాన
జన్మసార్ధకమంటు జయము కాగ !
ఊహకందని తృప్తి ఉత్సాహమగురక్తి
జన జాతరనుజూస్తె మన సుభక్తి!
ఈ నేల పుణ్యమే ఈ గాలి ధన్యమే
ఈ నీళ్ళ సౌరభం ఇగురమివగ!
అరుదైనదృశ్యాలు ఆవిష్కరణపుష్టి
పరిణామ సమహార ప్రణవమనుచు!
అస్థిత్వ లోచనం అనుభూతి ధీయుక్తి
పంచభూతాత్మకం ప్రగతి రథము!
ఏ దేశమందుంది యింతచక్కని రీతి
మానవోత్తములంటె మనమె గదర!
త్రికరణా శుద్ధులే తీరుతెన్నులరూపు
స్థితిసృష్టి లయలన్ని గతినిమార్చు!
ప్రతి హృది స్పందనం ప్రజ్ఞావిశేషంబు
సంఘశ్రేయపు రక్ష సంస్కరణము!
ఒక్కొక్కరేకమై చక్కని నడవడై
ధర్మమోక్షపుదీక్ష దండి ధాత్రి !
పావనం పరవశం పరిణతి వైభవం
ఉత్క్రృష్ట తేజంబు ఊయలూగు!
హైందవా ధర్మమే అఖిలాండజగతికి
స్వచ్ఛసౌరభకాంతి సౌమ్యశోభ!
తే.గీ!
కుళ్ళు లౌకిక కుత్రలు కుమతివిధము
సకలసౌభాగ్య శుభమిచ్చు సంయమనము!
సఖ్యతను పంచె సంస్కార సంస్కృతౌర
లేదు ఇటువంటి ధర్మంబు వెదికిచూడ!

**డా.పాండాల మహేశ్వర్**
**గోస్కొండ పోచంపల్లి యాదాద్రి భువనగిరి జిల్లా**


# గణపవరం గ్రామంలో వీధి ఖబ్జా

**- ఫెన్సింగ్ వేసి దర్జాగా కబ్జా చేసే ప్రయత్నం**
**- ప్రశ్నిస్తే ఇష్టం వచ్చినట్లు దౌర్జన్యం**
**- న్యాయం చేయాలంటూ గ్రామానికి చెందిన ఎస్సీ కులస్తుల నిరసన**





**కోదాడ టౌన్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** ఎవరన్నా స్థలాలు ఎకరాలు చెరువులు కుంటలు ఖబ్జా చేస్తూ ఉంటారు. కానీ ఓ గ్రామంలో వీధులను కూడా వదలకుండా ఖబ్జా చేయడంతో వీధిలో ఉన్న కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేసిన సంఘటన మండల పరిధిలోని గణపవరం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. బాధితులు స్థానికులు మాట్లాడుతూ కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలోగాంధీనగర్ కాలనీ కి చెందిన పప్పుల పాపమ్మ ఇంటి ముందర వీధి కబ్జాకు గురికావడంతో వారి కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. 12 అడుగుల బజారు అక్రమణకు గుర్రైందని దీంతో వీధి మొత్తం గేదలు కట్టివేస్తూ నడవకుండా చేస్తున్నారని అడిగితే దూషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులను ఆశ్రయించిన పట్టించుకోవడంలేదని తక్కువ కులస్తులమని ఆక్రమణకు గురి చేసిన వారు దూషిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కొంతమంది తమ ఇంటి వద్ద వరకు వీధిలో ఇనుప కంచే వేశారని తెలిపారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పప్పుల పాపమ్మ, ఏసోబు, తిరపయ్య, పప్పుల కోటయ్య,పిట్టల బాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దగట్టు జాతరలో ఆకట్టుకుంటున్న డప్పులు,కోలాటం,టి ఎస్ ఎస్ బృందాల కళా ప్రదర్శనలు

**- ఆసక్తిగా తిలకిస్తున్న భక్తులు,ప్రజలు**





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి (ప్రజాజ్యోతి):**తెలంగాణాలో రెండో అతి పెద్ద జాతరైన పెద్దగట్టు జాతర అత్యంత వైభవపేతంగా జరుగుతున్న తరుణంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16 నుండి చేపట్టిన టి. ఎస్. ఎస్ సభ్యులు,కోలాటం,డప్పులు వివిధ బృందాల నృత్యులు ఎంతగానో భక్తులను ఆకట్టుకుంటున్నాయి. పెద్దగట్టు జాతరకి వచ్చే భక్తులు,ప్రజలను జిల్లాలోని పురాతన దేవాలయాల వైభోగలు,పర్యాటక ప్రాంతాల విశిష్టతల పై కళాకారులు ప్రదర్శనల ద్వారా విచ్చేసిన భక్తులు,ప్రజలకు ఎంతగానో కళా ప్రదర్శనల ద్వారా వివరిస్తున్నారు. టి ఎస్ ఎస్ కళాబృందాలచే గేయ పాటలు,తుంగతుర్తి మండలం రావులపల్లి గ్రామానికి చెందిన సి. హెచ్ వీరయ్య డప్పుల బృంద%శీ%,తిరుమలగిరి మండలం మామిడాల కు చెందిన బెడద స్వప్న ఆధ్వర్యంలో కోలాటం బృందం ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. వచ్చే భక్తులు,ప్రజలకు ఎంతగానో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మూడో రోజున టి ఎస్ ఎస్ కళా బృందాలు అంతరించిపోతున్న పల్లె పాటలు,జానపద గేయాలు,సంస్కృతి సంప్రదాయాలపై, పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి పై పాడిన పాటలు అలాగే పురాతన దేవాలయలపై,జాతర చరిత్ర పై చెప్పిన కథలు వీక్షకులు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా చూడాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):**రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.



జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,అదనపు కలెక్టర్ పి.రాంబాబు,జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి,నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని,జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూన్నామన్నారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి నారాయణరేడ్డి,జిల్లా విద్యుత్ శాఖ అధికారి పాల్రాజ్,పౌర సరఫరాల శాఖ అధికారి రాజేశ్వర్,నీటి పారుదల,అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.